వన మహోత్సవానికి సన్నద్ధం

- రామన్నపేట మండలంలో 78,500 మొక్కలు నాటాలని లక్ష్యం
- 24 నర్సరీల్లో సిద్ధంగా ఉన్న 90వేల మొక్కలు
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

రామన్నపేట : రాష్ట్రంలో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో ప్రతి ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడు తోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా వన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేం దుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. మరో వారం రోజుల్లో ఊరూరా వనమహోత్సవం కార్య క్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 78,500 మొక్క లను నాటాలని అధికారులు లక్ష్యం పెట్టుకు న్నారు. ఇందుకోసం మండలంలోని 24గ్రామాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న నర్సరీ ల్లో 90వేల మొక్కలు పెంచారు. నర్సరీల్లో నీడనిచ్చే మొక్కలతోపాటు, పూలు, పం డ్లు, కలప, కర్జూర, ఈత మొక్కలతో పాటు మరికొన్ని రకాల పూలు, పండ్ల మొక్కలు అం దుబాటులో ఉన్నాయి.


రామన్నపేట నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

72స్థలాల గుర్తింపు..

వన మహోత్సవంలో భాగంగా మండల వ్యాప్తంగా 78,500మొక్కల నాటాలని అధికారులు నిర్ణయిం చారు. ఇందుకోసం ఇప్పటి వరకు 61,100 మొక్క లను నాటడానికి 72 స్థలాలను గుర్తించారు. 29 సామాజిక స్థలాల్లో 26,200 మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్ కింద 21,100 మొక్కలు, కాలువ కట్టల వెంట 11,600 మొక్కలు, చెరువుకట్టల వెంబడి 1400 మొక్కలు, సంస్థలలో 800 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 39 స్థలాలలో 19,860 గుంతలు తీయించినట్లు అధికారులు తెలిపారు.

గుంతలు తీయిస్తున్నాం



జిల్లా యంత్రాంగం నిర్దే శించిన లక్ష్యానికి అనుగు ణంగా మొక్కలు నాటడా నికి సన్నాహాలు మొదలు పెట్టాం. గ్రామాల వారీగా గుంతలు తీయించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నీడనిచ్చే చెట్లతోపాటు పూలు, పండ్ల మొక్కలు నర్సరీల్లో అందు బాటులో ఉన్నాయి. వర్షాలు పూర్తిస్థాయిలో కురిస్తే వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

– పి.వెంకన్న ఏపీఓ, రామన్నపేట

28రకాల మొక్కలు...

నర్సరీల్లో 28 రకాలకు చెందిన మొక్కలు ఉన్నాయి. వాటిలో కానుగమొక్కలు 27,350, గుల్మోరా మొక్కలు 20,350, ఖర్జూర మొక్కలు 22, 100 రైన్‌ట్రీ 2600 శివ 300, జామమొక్కలు 750, గులాబీ 2650, సీమతంగేడు 6230, మందార మొక్కలు 2900 , చింత 8200 ఈత 3700, పారిజాతం 1300 మొక్కలతో పాటు మరికొన్ని రకాల పండ్లు, పూల మొక్కలు ఉన్నాయి.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యలపై సీపీఐ నిరం తరం పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రం లో జరిగిన సీపీఐ మండల మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని బునాదిగాని కాల్వను పూర్తి చేసి సాగునీరు అందిం చాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, 30పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి 24గంటల వైద్య సేవలందించాలన్నారు. సీపీఐ నాయకుడు యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహిం చిన కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బోలగాని జయరాములు, బత్తిని యాదగిరి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కృష్ణ, వెంకటేశం, బత్తిని నరేష్, రాములు, దయాకర్‌రెడ్డి, రాజమణి, సుల్తాన్ పురుషోత్తం, మత్స్యగిరి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆర్య వైశ్యులు సామాజిక సేవలో ముందుండాలి

చౌటుప్పల్ : ఆర్య వైశ్యులు సామాజిక సేవలో ముం దుండాలని రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్‌గుప్తా అన్నారు. అమవాస్యను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. ప్రతి అమవాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంశెట్టి చంద్రశేఖర్, ఊర కృష్ణమూ ర్తి, కాంశెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్, తడక మల్ల శ్రీనివాస్, దాచేపల్లి రాజు, కాంశెట్టి ప్రభాకర్, దాచేపల్లి విజయ్‌కుమార్, శోభన్‌బాబు, నీల రమే ష్, చెరుకు అశోక్, తాటిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి : పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థు లకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలం లోని రాయగిరి గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశా లలో మధ్యాహ్న భోజన వంటలను, వంటలో ఉప యోగించే సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులు ఆహారాన్ని అందిస్తున్నరా లేదా అనేది ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యా యులు బోధించే పాఠాలను విన్నారు. అనంతరం పట్టణంలోని సింగన్నగూడెం చౌరస్తా వద్ద ఉన్న ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. హస్టల్‌లో సీసీ కెమెరాలు ఉండేలా చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అవసరమైన బుక్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పదో తర గ తి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికను రూపొందించుకుని పాటించాలన్నారు. ఆయన వెంట డీఆర్‌డీఓ నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అండాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దజేయాలని ఎంఈఓ భాస్కర్ అన్నారు. బుధవా రం మండలంలోని లోతుకుంటలో గల కస్తూరిబా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ వసతి గృహాల ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించిన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. నాణ్యమైన వంట సరుకులను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెం ట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దుర్గ, రహీ మున్నీసా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

మోత్కూరు : మత్తు పదార్థాలకు విద్యార్థులు దూ రంగా ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సం స్థ కార్యదర్శి పి.మాధవీలత అన్నా రు. అంతర్జా తీయ డ్రగ్స్‌కు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించు కుని బుధవారం మున్సిపల్ కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిషేధం, బాలల సంరక్షణ చట్టాలపై నిర్వహించిన అవ గాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థు లతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాలలోని వసతు లు, విద్యార్థులకు అందజేస్తున్న మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ ప్రీతి స్వరూప్ పవర్, సహాయక న్యాయవాది ప్రకాష్‌రెడ్డి, వైద్యాధికారి అమరావతి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద ప్రొబెషనరీ ఎస్ఐ నోయల్‌రాజ్, లీగల్ ఏయిడ్ సంస్థ ప్రతినిధి కురుమేటి యాదయ్య తదిత రులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

రామన్నపేట : డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. బుధ వారం ఎక్సైజ్‌శాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకం–అనర్థాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు పాల్గొని మాట్లా డారు. విద్యార్థులు, యువకులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ శంకర్, యాంటిడ్రగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, తండు కృష్ణకౌండిన్య, అనిత, డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ బ్రహ్మం, రాచమల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మాధవీలత

వలిగొండ : మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు బుధవారం మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యం లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యుడు బత్తుల గణేష్, ఎంఈఓ భాస్కర్, ఎస్సై యుగంధర్, ఎక్సైజ్ ఎస్సై క్రాంతి, ఉపాధ్యా యులు స్వామి, రాజు, కానుగంటి శ్రీశైలం తదితరు లు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ దీపిక

ఆలేరురూరల్ : మత్తు పదార్థాలకు యువత దూరం గా ఉండాలని ఎక్సైజ్ సీఐ దీపిక అన్నారు. బుధ వారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఎస్సై విజయ, హెడ్ కానిస్టేబుల్ రంగయ్య, ఇమాన్, విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

రామన్నపేట : రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాం డ్ చేశారు. రామన్నపేట నియోజకవర్గ సాధనకు బుధవారం మండల కేంద్రంలో రెబ్బస్ రాములు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. గత డీలిమిటేషన్‌లో కోల్పోయిన రామన్నపే ట నియోజకవర్గాన్ని సాధించడమే లక్ష్యంగా అఖిల పక్షం కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశం లో వివిధపార్టీల నాయకులు బండ మధుకర్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎర్ర రమేష్, ఎస్‌కే చాంద్, మీర్జా ఫజల్‌బేగ్, నల్ల నరేందర్, గూని రాజు, బొడ్డు శంకర్, సాల్వేరు అశోక్, బొడ్డుపల్లి లింగయ్య, గం గాపురం యాదయ్య, వర్కాల గోపాల్, రామోజు నర్సింహాచారి, వీరమల్ల ముత్తయ్య, పెండెం రవిం దర్, బత్తుల సత్తయ్య మిర్యాల మల్లేషం, గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న నాయకులు

రోడ్డుపై గుంత పూడ్చివేత


రోడ్డుపై పూడ్చిన గుంత

సాక్షి ఎఫెక్ట్..

యాదగిరిగుట్ట రూరల్ : యాద గిరిగుట్ట– రాజాపే ట మధ్య గల ప్రధాన రహదారిపై మా సాయి పేట గ్రామ సమీపంలో ప్రమా దకరంగా ఉన్న గుంతపై ఈ నెల 23న ఆదమరిస్తూ..అంతే సంగ తులు అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో ప్రచురిత మైన కథనానికి అధికారులు స్పందించారు. బుధ వారం రోడ్డు మధ్యలో ఉన్న గుంతను కాంక్రీట్‌తో పూడ్చివేశారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

రామన్నపేట: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన రామన్నపేట మండలం కొమ్మాయిగూడెంలో బుధ వారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఎర్ర తిరుమలేష్(40)బుధ వారం సాయంత్రం గ్రామంలోని కాటమయ్య గుడి సమీపంలో తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమా దవశాత్తు జారి కిందపడ్డాడు. పరిసర ప్రాంత రైతు లు గమనించి వెంటనే అతడిని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృ తిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని నాయకులు బావండ్లపల్లి బాల రాజు, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, గంగాపురం వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షిప్త సమాచారం

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ విద్యార్థి సం ఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికి విలేకరులతో అయన మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమ లు చేసి కాంగ్రెస్‌పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఆయనవెంట ఎడ్ల మహాలింగం, మహిపాల్‌రెడ్డి, మోటె నవీన్‌కుమార్, పులిగిల్ల కిష్టయ్య, ఆకిటి శివ, మోటె శివ, సాయి, మల్లేష్, విష్ణుమూర్తి శ్రీధర్ ఉన్నారు.

ఇళ్లకు నష్టం జరగకుండా చూడాలని వినతి

రామన్నపేట: ధర్మారెడ్డిపల్లి కాలువ విస్తరణలో భాగంగా కొమ్మాయిగూడెం గ్రామంలోని ఇళ్లకు, ఇంటి స్థలాలకు నష్టం కలుగకుండా చూడాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ హనుమంత రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్ర మంలో నాయకులు జెల్లెల పెంటయ్య, మాటూరి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు, తిరుపాల పాండు, జాల చంద్రయ్య, జాల జంగయ్య, బాల గోని గణేష్, బుగ్గ స్వామి, బాత్క మహేష్, జాల భారతమ్మ, జంగమ్మ, తిరుపాల యాదమ్మ, వీరమ ల్ల పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై చర్య తీసుకోవాలని ఎంఈఓకు..

మోత్కూరు : నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని కోరుతూ తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య బుధవారం ఎం ఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజే శారు. వినతి పత్రం అందజేసిన వారిలో చాతరాశి వెంకన్న, జంగ నరేష్, గణేష్ పాల్గొన్నారు.

చెరువు మట్టి తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామానికి చెం దిన మల్బావోని చెరువు నుంచి మంగళవారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తర లిస్తున్న 23 టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కు మార్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. అనంతరం మైనింగ్ అధికారులకు సమాచారం అం దించి కేసును అటాచ్ చేసినట్లు తెలిపారు.

ఇసుక డంప్ చేసిన ఇద్దరిపై కేసు

రాజాపేట : మండల కేంద్రంలోని పాముకుంట క్రాసింగ్ వద్ద ఇసుక డంపు చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. వివరాల ప్రకారం.. మండలానికి చెందిన శ్రీను, రమేష్‌లు బిల్డింగ్ మెటీరియల్ పేరుతో ఇసుకను డంప్ చేసుకుని విక్ర యిస్తుండడంతో వారిపై కేసు నమోదు చేసి ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

ట్రాఫిక్ పోలీసులకు బారికేడ్లు అందజేత

బొమ్మలరామారం : హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ లోని శ్రీకర రాఘవేంద్ర ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు 10 బారికేడ్లు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఐ బుగ్గ శ్రీశైలం, ఆసుపత్రి ఎండీ అఖిల్, మార్కె టింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రెడ్డి, శరత్, మయూర్, దంతపల్లి వంశీ రెడ్డి పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలని రాస్తారోకో

వలిగొండ : భీమలింగం కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూ రు అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వలిగొండ పులిగిల్ల రోడ్డుకు ఉన్న కల్వర్టులను కూల్చి భీమలింగం కాల్వకు నీటి విడుదల నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, నాయకులు సీఎస్.రెడ్డి, ఏలే చం ద్రశేఖర్, బోళ్ల సుదర్శన్, బంగారుపు లింగస్వామి, కొప్పుల యాదిరెడ్డి, ఎలిమినేటి వెంకటేశం, రాచ కొండ కృష్ణ, ఆనంద్, పుల్లయ్య, శ్రీనివాస్, రాము లు, నరసింహ, మత్స్యగిరి, లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, నాగరాజు, వెంకటేశం, పద్మా రెడ్డి, రామచంద్రం, రంజిత్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.


రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'

రాజాపేట : ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమ ర్జెన్సీ'అని బీజేపీ సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బింగి శ్రీనివాస్ అన్నారు. ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధ వారం మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లోబీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర సన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు మార్క శివ, నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి, కాసోజు సంపత్, దిడ్డి సత్యనారాయణ, శంక ర్, బీమనపల్లి రమేష్, బోగ పాండు, గుజ్జ రామచం ద్రం, కటుకం నాగేష్, నర్సింహులు, శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

పాల సంఘాల చైర్మన్ల ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మైలార్‌గూ డెం గ్రామ పాల సంఘం ఎన్నికను బుధవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా మారెడ్డి కొండల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ నాతి యశోద, పసుల రాజు, ఎడ పల్లి మల్లేష్, బండి ముత్యాలు, గోపాల వెంకటేష్, రాజు, కాదూరి శ్రీశైలం, బాలరాజ్, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం పాల సంఘం ఎన్నికలను బుధవారం నిర్వహిం చారు. చైర్మన్‌గా గొర్ల సత్యనారాయణ, డైరెక్టర్లుగా గర్దాసు వెంకటేశం, కంబాలపెల్లి లింగస్వామి ఎన్నికయ్యారు. నూతన చైర్మన్, డైరెక్టర్లను స్థానిక బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, రవ్వ నర్సింహ, రాస వెంకటేశం, సింగనబోయిన సత్య నారాయణ, వెంకటేశం, రవిశంకర్, దామోదర్, సింగనబోయిన జంగయ్య, పాండు పాల్గొన్నారు.

గోధుమకుంటలో..

రాజాపేట : మండంలోని బొందుగుల గ్రామం లోనిమదిర గ్రామమైన గోధుమకుంట పాల ఉత్ప త్తిదారుల సహకార సంఘం ఎన్నికలను బుధ వారం నిర్వహించారు. చైర్మన్‌గా శీలం ఉపేందరె డ్డిని, డైరెక్టర్లుగా శీలం స్వరూప, మధూసూదన్‌రెడ్డి లను ఎన్నుకున్నారు. చైర్మన్, డైరెక్టర్లను బొందు గుల మాజీ సర్పంచ్ జూలకుంట్ల రాంగోపాల్‌రెడ్డి శాలువాతో సన్మానించారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తనిఖీలు నిర్వహించారు. ఈ సం దర్భంగా దుకాణాల్లో స్టాక్ వివరాలను పరిశీలింఆ చరు. యూరియా కొరత లేకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామ న్నారు. ఆయన వెంట ఏఓ రమాదేవి ఉన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ఆత్మకూరు(ఎం): రైతు సంక్షేమమే ధ్యేయమని కాం గ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయ డంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ప్రధాన కార్య దర్శి కందడి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల బహూకరణ


బెంచీలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు హెదరాబాద్‌కు చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, తెలంగాణ రెడ్డి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బొక్క భూపాల్‌రెడ్డి సమకూర్చిన సిమెంట్ బెంచీలను బుధవారం డిప్యూటీ తహసీ ల్దార్ నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ సోములు మాధవరెడ్డి, పంచాయతీకార్యదర్శి రజిత అందజే శారు. అదేవిధంగా 50 మంది మహిళలకు భోజన ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఉపసర్పంచ్ నారి రాజేందర్, చింతల రామకృష్ణ, పబ్బు యాదయ్య, భీమగాని నర్సింహ, శంక రయ్య, మల్లేశ్, శివ, బాల్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, కొమ్మురయ్య, మైల శ్రీశైలం, మండల వెంకటయ్య, బంటు గణేశ్, గంగదేవి కొండల్‌పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

భువనగిరిటౌన్ : వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో భువనగిరి పట్టణంలోని 700 సర్వేనం బర్‌లో 105 మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చారని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ కోరారు. పట్టాలు ఇచ్చిన స్థలాన్ని చదును చేసి పేద లకు ఇళ్లస్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టాలు పొందిన లబ్ధిదారులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కష్ణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య కల్లూరి నాగమణి కమిటీ సభ్యు లు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, బోడ శంకర్, నరాల నరసింహ, దాల్ యాదగిరి, వెంకటేశం, చం ద్రశేఖర్, మాదాసు మంజుల, కళమ్మ, నాగమణి, కృష్ణవేణి లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని జన గాం, వావిళ్లపల్లి, చిల్లాపురం గ్రామాల్లో గురువా రం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ దివ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్‌లో మరమ్మతుల కారణం గా విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

కొప్పుల కృష్ణారెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగ డప గ్రామానికి చెందిన కాన్సిలేట్ జనరల్ ఆఫ్ ఇం డియా (కాలిఫోర్నియా) అధికారి కొప్పుల శ్రీకర్ రెడ్డి తండ్రి రిటైర్డ్ ఆర్మీ అధికారి కొప్పుల కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన స్వగ్రామం కొండగడపలో కృష్ణారెడ్డి దశదిన కర్మను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర ప టానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీధర్‌రెడ్డి, రవీం దర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహ రెడ్డి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, నాయకులు లెంకల వేణు, ఎర్రవెల్లి యాదయ్య, అంబటి నర్సయ్య, శ్యామ్‌శెట్టి రమేష్, రామాచారి, రమేష్ పలువురు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): గొర్రెల పెంపకందారుల సం ఘం మండల కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్రాముల గణేష్(కూరెల్ల), ఉపాధ్యక్షులుగా కోరె యాదగిరి, కొసన శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల బీరయ్య, సహాయ కార్యదర్శులుగా దుర్గం యాద మల్లు, చిన్న లక్ష్మయ్య, కోశాధికారిగా కవిడె నర్సిం హ, గౌరవ సలహాదారులుగా మజ్జిగ బీరయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, కార్యదర్శి మద్దెపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ అయిలయ్య


సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, పల్లె శ్రీనివాస్‌గౌడ్

ఆలేరు : ప్రభుత్వ విప్ బీర్ల బుధవారం హైద రాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థి తిని సీఎం వివరించారు. సీఎంను కలిసిన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు అండెం సం జీవరెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లోని జలసౌధాలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు. నియోజకవ ర్గంలోని బొల్లేపల్లి, బీమలింగం, అలీ నగర్ కాలువల మరమ్మతులకు రూ. 30కోట్ల నిధు లు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా చిన్నేరు వాగుపై ఉన్న మాదారం, వడపర్తి, అనాజీపురం, బొల్లే పల్లి వద్ద చెక్ డ్యాముల నిర్మాణానికి రూ. 25 కోట్లు , మూసీ వాగుకు సంబంధించిన అన్ని ఫీడర్ కాలువల్లో గుర్రపు డెక్క ఆకు తొలగిం పునకుకు ప్రతిఏడాది రూ.1.20లక్షల బడ్జెట్ కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

రేపు 'బెస్ట్ అవైలబుల్' లక్కీ డ్రా

భువనగిరిటౌన్ : బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 2025–26 విద్యాసంవత్స రానికి గాను 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) 5వ తరగతి రెసిడెన్షియల్‌లో ప్రవేశాలు కల్పిం చేందుకు ఈ నెల 27 ఉదయం 11 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో లక్కీ డ్రా తీయను న్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జినుకల శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, వారి పిల్లలను తీసుకొని ఉదయం 10:30 గంటలలోపు హాజరు కావాలని పేర్కొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: కళాశాలలో నిర్వహిం చే జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్వామి వివేకానంద కళాశాల సెక్రటరీ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ కె. హేమామాలిని అన్నారు. బుధవారం మండలంలోని స్వామి వివేకానం ద ఫార్మసీ కళాశాలలో దివీస్ ల్యాబ్స్ ఆధ్వ ర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల లో చివరి సంవత్సరం పూర్తి చేసుకున్న 62 మంది విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దివీస్ ల్యాబ్స్ హెచ్‌ఆర్, మేనేజర్ కె. హరికృష్ణ, అధ్యాపకు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేష నల్ కళాశాలలో పలు ప్రైవేటు కంపెనీల ఆధ్వ ర్యంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిం చారు. 45మంది విద్యార్థులు మేళాలో పాల్గొ నగా 10మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాల కరస్పాంటెండెంట్ సిలివేరు ధనలక్ష్మి సిలివేరు శ్రీనివాస్, అశోక్, నిరంజన్, నిఖిల్, లింగస్వామి, రాజేష్, జ్యోతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభా గం అధ్యక్షుడు చెంగోజు రామాచారి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షం లో బీఆర్‌ఎస్‌లో చేరారు. కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్య నారాయణ, నాయకులు ప్రతికంఠం శ్యంతన్ రాజు, నాతి మల్లిఖార్జున్‌పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే 'రైతు భరోసా' విడుదల

యాదగిరిగుట్ట: స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ప్రజలను మభ్యపెట్టేందుకే రైతు భరోసా నగదు విడుదల చేశారని బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నార్మూల్ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి ఆరోపించారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ బీస కృష్ణం రాజుగౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.